క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ పాలనలో అందరికీ సంక్షేమం

పోడూరు: వైఎస్సార్ సీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం సాధ్యమని కొమ్ముచిక్కాల వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగరాజు బాలాజీవర్మ అన్నారు. కొమ్ముచిక్కాలలో 40మంది లబ్ధిదారులకు సోమవారం ఆయన వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా బాలాజీ వర్మ మాట్లాడుతూ పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గుంటూరి ఫణివర్మ, తానేటి సురేష్, గొట్టుముక్కల రామకృష్ణంరాజు పాల్గొన్నారు.

స్పందనకు వివిధ సమస్యలపై 26 అర్జీలు



సబ్‌కలెక్టర్ కార్యాలయ ఏవోకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో వివిధ సమస్యలపై 26 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమం ద్వారా పలు సమస్యల పరిష్కారమవుతున్నాయని కార్యాలయ ఏవో యేడిద శ్రీనివాస్ అన్నారు. స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయ వీడియోకాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన స్పందనలో డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల ప్రజల నుంచి పలు సమస్యలపై వచ్చిన అర్జీలను ఏవో స్వీకరించారు. ఈ రోజు అందిన అర్జీల్లో ఇంటి స్థలం కోసం, వృద్ధాప్యపు పెన్షన్ కోసం, భూసర్వే సమస్య పరిష్కారం కోసం, ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు తదితర పలు సమస్యలపై డివిజన్‌లోని వివిధ ప్రాంతాల నుంచి అర్జీలు అందాయి.

సంజయ్‌కిషన్‌కు ఘన సన్మానం



హైదరాబాద్‌లో పాస్టర్ సంజయ్ కిషన్‌ను సత్కరిస్తున్న కళాకారులు

నరసాపురం రూరల్: నరసాపురానికి చెందిన తోతారమూడి సంజయ్ కిషన్ చేసిన సేవాకార్యక్రమాలకు హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గాన సభలో ఆయనను ఘనంగా సత్కరించారు. ఆలూరి కల్చరల్ సోషల్ ఆర్గనైజేషన్ అధినేత డాక్టర్ ఆలూరి విల్సన్ ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వివిధ రంగాల్లో సేలవందించిన వారికి పురస్కారాలు అందించారని సంజయ్ కిషన్ సోమవారం తెలిపారు. వెంకటేశ్వర విశ్వవిద్యాలయ పూర్వ ఛాన్సలర్, ఆచార్య కొలకలూరి ఇనాక్, సినీ గేయ రచయిత, దర్శకుడు డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ నాగేశ్వరం, శంకరం, ప్రముఖ సినీ నటులు మాణిక్, గాయని ఇందిరా, సిటీ సివిల్ కోర్ట్ సూపరింటెండెంట్ అంజనీదేవి, నారాయణ, నరేందర్, నృత్యగురువు శోభారాణి పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యాలను వృద్ధి చేసుకోవాలి

పాలకొల్లు సెంట్రల్: వాణిజ్య విద్యను అభ్యసించే విద్యార్థులు నేడు మారుతున్న సాంకేతిక మార్పులకు తగినట్లుగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని డాక్టర్ గంట గ్రేస్ అన్నారు. సోమవారం స్థానిక బి ఆర్ఆర్అండ్ జీకేఆర్ చాంబర్స్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో అంతర్జాతీయ వాణిజ్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సెమినార్‌లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రేస్ మాట్లాడుతూ వాణిజ్యంలో వస్తున్న కొత్త విధానానికి అనుగుణంగా నూతన కోర్సులను నేర్చుకుని తమ వృత్తి నైపుణ్యాలు ప్రదర్శించాలన్నారు. కళాశాల సెక్రటరీ కె. రామరాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ డి వెంకటేశ్వరరావు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వేడుకగా దేవీ ఖడ్గమాల పారాయణ

పెనుగొండ: శ్రావణ మాసం సందర్భంగా సిద్ధాంతంలోని పార్వతీ సమేత నందీశ్వర స్వామి ఆలయంలో దేవీ ఖడ్గమాల పారాయణ నిర్వహించారు. నందీశ్వర స్వామి ఆలయంలో ఉదయం నుంచి ఆలయ అర్చకులు కాల్దారి పెద బాబు, కాల్దరి సుబ్బయ్య బ్రహ్మత్వంలో 20 రోజులుగా సామూహిక పారాయణ నిత్యం 500 సార్లు జపిస్తున్నారు. సోమవారం నాటికి 10వేలు పూర్తయిన సందర్భంగా అమ్మవార్లకు అభిషేకం, కుంకుమ పూజ నిర్వహించారు. ఆలయాధికారి కే జానకి రామరాజు పాల్గొన్నారు.

కేంద్ర బృందం పర్యటన

తాడేపల్లిగూడెం రూరల్ : స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్–2023లో భాగంగా సోమవారం మండలంలోని ఆరుగొలను, కొత్తూరులో కేంద్ర బృందం సభ్యులు పర్యటించారు. గ్రామంలోని ఇంటింటికి, అంగన్‌వాడీ, పాఠశాలలు, ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈవోపీఆర్‌డీ ఎం.వెంకటేష్, డీపీఆర్‌సీ ఎడ్వర్డ్, పంచాయతీ కార్యదర్శి బి.శ్రీనివాస చంద్రరాజు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా పౌష్టికాహారం పంపిణీ



పోడూరు: వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్



పాలకొల్లు అర్బన్: భగ్గేశ్వరంలో గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు అందజేస్తున్న దృశ్యం



యలమంచిలి: కాంభొట్లపాలెంలో గర్భిణులకు సంపూర్ణ పోషణ కిట్‌లు పంపిణీ చేస్తున్న బొంతు వెంకట కర్ణారెడ్డి తదితరులు

పోడూరు: బాలింతలు, గర్భిణుల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం పౌష్టికాహారం పంపిణీ చేస్తోందని జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు అన్నారు. పోడూరు ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు, తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళిసాగర్ ముఖ్యఅతిథులుగా పాల్గొని గర్భిణులకు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ పెద్దిరాజు, ఎంపీపీ సుమంగళి సాగర్ మాట్లాడుతూ భావి భారత పౌరుల సంపూర్ణ ఆరోగ్యం కోసమే సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ పోషణ కిట్లు ప్రభుత్వం ద్వారా అందజేస్తున్నారన్నారు. పాలకొల్లు ప్రాజెక్ట్ ఐసీడీఎస్ సీడీపీఓ సీహెచ్.ఇందిర మాట్లాడుతూ గర్భిణులు ప్రతీరోజు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఎంపీడీఓ డి.సుహాసిని, పోడూరు సర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు, ఐసీడీఎస్ ఏసీడీపీఓ పి.నాగరత్నం, ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు, దేవస్థానం చైర్మన్ పోడూరి సత్యసాయిబాబా, ఎంపీటీసీ పోడూరి నాగరాజారావు, సూపర్‌వైజర్లు కె.మోహనరాణి, జి.హేమతులసి, ఎంఎస్ పద్మావతి, అంగన్‌వాడీ టీచర్లు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

కొమ్ముచిక్కాలలో..

కొమ్ముచిక్కాలలో సోమవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగరాజు బాలాజీవర్మ, సీనియర్ నాయకులు గుంటూరి చంటిరాజు, గుంటూరి ఫణివర్మ, తానేటి సురేష్, వీఆర్‌ఓ జి.వెంకన్న, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ

పాలకొల్లు అర్బన్: గర్భిణులు, బాలింతలు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన సంతానం కలుగుతారని వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శిద్దాని మహేష్‌కుమార్ అన్నారు. మండలంలోని భగ్గేశ్వరం అంగన్‌వాడీ కేంద్ర ఆవరణలో సోమవారం గర్భిణులు, బాలింతలకు డా.వైఎస్సార్ సంపూర్ణ పోషణలో భాగంగా పౌష్టికాహారం కిట్లు అందజేశారు. పంచాయతీ కార్యదర్శి సమతం పట్టిసీమ రవి శంకర్, వెల్ఫేర్ అసిస్టెంట్ సమతం గణపతిరావు, వైఎస్సార్ సీపీ నాయకులు అందే మార్కెండేయులు, అందే అంకయ్య, జోగి శ్రీనివాస్, కొయ్యే కిషోర్ గాంధీ, ఏఎన్ఎం ఎస్ భారతి, ఎంఎల్‌హెచ్‌పీ ఎస్ శ్రావణి, అంగన్‌వాడీ వర్కర్లు షేక్ సత్తార్ బీబీ, కె రాధ, డి వెంకటరమణ, పి సుబ్బలక్ష్మి, ఆశ వర్కర్లు లక్ష్మి, కుమారి పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సమాజాభివృద్ధి

యలమంచిలి: పౌష్టికాహారంతోనే సమాజాభివృద్ధి సాధ్యమని వ్యవసాయ సలహా మండలి యలమంచిలి మండల చైర్మన్, బూరుగుపల్లి సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ బొంతు వెంకట కర్ణారెడ్డి అన్నారు. కాంభొట్లపాలెంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం పార్టీ నాయకులతో కలిసి ఆయన గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్‌లు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కాంభొట్లపాలెం గ్రామ కమిటీ అధ్యక్షుడు శీలం వీరబాబు వైఎస్సార్ సీపీ నాయకులు మంద హరికుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గంధం శ్రీదేవి, అంగన్‌వాడీ వర్కర్లు, ఏఎన్ఎం వరలక్ష్మి, మహిళ పోలీస్ నాగలక్ష్మి ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష

పెనుగొండ: తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్షగా నిలుస్తాయని పెనుగొండ సర్పంచ్ నక్కా శ్యామలాసోనీ అన్నారు. సోమవారం పెనుగొండ అంగన్ వాడీకేంద్రంలో నిర్వహించి తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొని గర్భిణులకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజరు ఎం విజయకుమారి, ఏఎన్ఎం వాసుదేవి, గర్భిణులు, బాలింతలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

దివ్యాంగుల ఆరోగ్య సంరక్షణకు హెల్త్ స్కీమ్

తాడేపల్లిగూడెం (టీఓసీ): దివ్యాంగుల ఆరోగ్య సంరక్షణలో నిరామయ హెల్త్ స్కీమ్ ఎంతగానో దోహదపడుతుందని భవిత సెంటర్ ప్రత్యేక ఉపాధ్యాయుడు ఎస్‌కే బాలీశ్వరయ్య తెలిపారు. సోమవారం భవిత సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆటిజం, సెరిబ్రల్‌పాల్సి, మానసిక వైకల్యం, బహుళ వైకల్యాలు ఉన్న దివ్యాంగులకు హెల్త్ ఇన్సూరెన్స్ ఎంతో ఉపయుక్తం అన్నారు. దివ్యాంగుల సంరక్షణ కోసం పని చేస్తున్న నేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరామయ హెల్త్ స్కీమ్ ఏర్పాటు చేశారని, రూ.లక్ష ఇన్సూరెన్స్ వర్తిస్తుందని తెలిపారు. దేశంలోని ఏ ప్రాంతంలోనైనా ఉచితంగా చికిత్సలు లభిస్తాయని తెలిపారు. హెల్త్ స్కీంలో చేరేందుకు మండలంలోని పాఠశాలల్లో దివ్యాంగులు తమ వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు మండలంలోని భవిత కేంద్రాలలో పనిచేస్తున్న సహిత విద్యా రిసోర్స్‌పర్సన్లు, ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లను సంప్రదించి వివరాలు తెలుసుకుని దరఖాస్తు చేయాలని సూచించారు.

చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం

పెనుగొండ: చేనేతలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని వడలి సర్పంచ్ కాసాని విజయలక్ష్మీ పెద్దిరాజు అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సోమవారం వడలిలో నేతన్నల సమావేశం నిర్వహించి చేనేత కార్మికుడు దొడ్డిపట్ల మల్లికార్జునరావును ఘనంగా సత్కరించారు. నా భూమి–నా దేశం పంచ ప్రాణ ప్రతిజ్ఞను నేతన్నలు, నాయకులు ముక్త కంఠంతో చేశారు. ఎంపీటీసీలు రెడ్డి గణేశ్వరరావు, దుర్గ భవానీ, వాసా కృష్ణవేణి, బి నరసింహమూర్తి, పుల్లేటికుర్తి అచ్యుత రామకృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చేనేత రంగం సాంస్కృతిక వారసత్వానికి సోపానం

పాలకొల్లు సెంట్రల్: చేనేత రంగం మనదేశ సంపన్నమైన, వైవిధ్యమైన సాంస్కృతిక వారసత్వానికి సోపానమని పట్టణ జేసీఐ రైజింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కావలి మౌని అన్నారు. సోమవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా స్థానిక జీవీఎస్‌వీఆర్‌ఎం మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఫ్యాషన్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మౌని స్వదేశీ ఉద్యమం దేశీయ పరిశ్రమలు ముఖ్యంగా చేనేత కార్మికులను ప్రోత్సహించిందన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు



పాలకొల్లు అర్బన్: చేనేత కార్మికులను సత్కరిస్తున్న ఐక్యవేదిక సంఘ నాయకులు



పాలకొల్లు సెంట్రల్: ఫ్యాషన్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందిస్తున్న జేసీఐ సభ్యులు

ఫ్యాషన్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీప్రసాద్, జేసీఐ సభ్యులు కారుమూరి సబిత, సూరిబాబు, మామిడి కౌశిక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వృద్ధ చేనేత కార్మికులకు సత్కారం

పాలకొల్లు అర్బన్: చేనేత వృత్తికి భద్రత కల్పించేలా పలు సబ్సిడీలు, రాయితీలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాలని జాతీయ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర యువజన అధ్యక్షుడు అల్లాడ సూర్య భాస్కరరావు కోరారు. మండలంలోని చింతపర్రులో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సోమవారం వృద్ధ చేనేత కార్మికులను సత్కరించారు. ముఖ్య అతిథిగా భాస్కరరావు పాల్గొన్నారు. వృద్ధ చేనేత కార్మికులు తమ్మా మార్లింగం, రావూరి త్రినాథరావు, కూర్మా కోటేశ్వరరావు, కాసా లక్ష్మి, వీరా గణపతి, వాసా చంద్రరావు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘ నాయకులు మావూరి ఆనందకుమార్, వాసా మల్లికార్జునరావు, చల్లా సాంబయ్య, వరద సూరిబాబు, అందే ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగు నివారణ మాత్రల పంపిణీకి ఏర్పాట్లు

మొగల్తూరు: నులి పురుగు నివారణకు అందించే ఆల్‌బెండ్‌జోల్ మాత్రలను ఈనెల 10న పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీడీవో వి బాబ్జిరాజు సోమవారం తెలిపారు. స్థానిక ఎంఈవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 9,125 మంది ఉన్నట్లు గుర్తించామన్నారు. ప్రతి విద్యార్థికి నులిపురుగు నివారణ మాత్రలు పంపిణీ చేసేందుకు వీలుగా ఆయా ప్రధానోపాధ్యాయులకు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో జాన్, ఆసుపత్రి సిబ్బంది ఆర్ శ్రీనివాస్, ఎస్ శ్రీనివాసరావు, పి రామకృష్ణ పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

పాలకొల్లు అర్బన్: నులి పురుగులు నివారిస్తే పిల్లలు ఆరోగ్యవంతంగా ఎదుగుతారని సర్పంచ్ పెన్మెత్స పద్మ అన్నారు. మండలంలోని వడ్లవానిపాలెం గ్రామ సచివాలయం వద్ద సోమవారం జాతీయ నులి పురుగు నివారణ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ



మొగల్తూరులో ఉపాధ్యాయులకు నులిపురుగు నివారణ మాత్రలు అందిస్తున్న ఎంపీడీవో

నెల 10న ప్రతీ గ్రామంలోను 19 ఏళ్ల లోపు పిల్లలందరికీ ఆల్బెండాజోల్ మాత్రలు మింగాలని వైద్యాధికారి డా. అడ్డాల ప్రతాప్‌కుమార్ కోరారు. నులిపురుగు కడుపులో పెరగడం వల్ల పిల్లల్లో రక్తహీనత బాధపడతారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పెన్మెత్స ఏసురాజు, ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, వీఆర్వో మండెల నరసింహరావు, ఎంఎల్‌హెచ్‌పీ కృష్ణవేణి, శ్రావణి, ఏఎన్ఎం అనిత పాల్గొన్నారు.

ఆలయాల చైర్మన్లకు సత్కారం

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలో ఉన్న వివిధ ఆలయాల ట్రస్ట్‌బోర్డు చైర్మన్లకు యునైటెడ్ కాపు క్లబ్ ఆధ్వర్యంలో సత్కారం చేశారు. సోమవారం స్థానిక క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, కనకదుర్గమ్మ ఆలయ చైర్మన్ కావలి శ్రీనివాసరావు, వేంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ జోగి వెంకటేశ్వరరావు, అష్టభుజ లక్ష్మీనారాయణస్వామి ఆలయ చైర్మన్ జవ్వాది పానకాలరావును యునైటెడ్ కాపు క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు గాది ఆంజనేయులు మాట్లాడుతూ ఆలయాల ట్రస్ట్ బోర్డు చైర్మన్ల ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. క్లబ్ సెక్రటరీ పళ్ళ్యావుల రవికుమార్, ట్రెజరర్ ఇనకొండ శేషాద్రి, కఠారి



వివిధ ఆలయాల ట్రస్ట్ బోర్డు చైర్మన్లను సత్కరిస్తున్న కాపు క్లబ్ సభ్యులు

నాగేంద్రకుమార్, ఆకుల ప్రసాద్, క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి యాళ్ల సూర్యనారాయణ, గుణ్ణం విశ్వేశ్వరరావు, వర్ధినీడి అంజిబాబు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సార్వా సాగు పనులు

మొగల్తూరు: సార్వా సాగుపనులు ఇంకా కొనసాగుతున్నాయి. కాలువలు సమయానికి వదిలినా శివారు ప్రాంతాలకు చేరకపోవడం, వరుణుడు కరుణించకపోవడంతో సాగు పనులు ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. కాలువలకు సమీపంలో ఉన్న రైతులు దుక్కులు దున్నుకుని ఆకుమడలు వేసుకుని ముందస్తు సాగు పనులు చేపట్టారు. దీంతో మండలంలోని 1,198 ఎకరాలకు సంబంధించి కేవలం 300 ఎకరాల్లో మాత్రమే నాట్లు వేయడం పూర్తయ్యింది. గత నెల జూలై ఆఖరివారంలో విస్తారంగా వర్షాల కురవడంతో రైతులు ఆలస్యంగా నైనా సాగు పనులు ప్రారంభించారు. మొగల్తూరు పంచాయతీలోని నక్కావారిపాలెం, ఇంజేటివారి పాలెం, శేరేపాలెం పంచాయతీ నవుడూరుగరువు, రామన్నపాలెం, కేపీపాలెం, పేరుపాలెం గ్రామాల్లో సార్వా సాగు పనులు ఊపందుకున్నాయి. వారం కురిసిన వర్షాలకు ఆకుమడులు వేయడంతో నారు కూడా



నవుడూరుగరువులో నాట్లు వేస్తున్న కూలీలు

సిద్ధం కావడంతో ఈనెలాఖరుకు నాటికి పూర్తిగా నాట్లు వేసుకోవడం పూర్తవుతుందని ఏవో అబ్దుల్ రహీమ్ తెలిపారు. రైతులు ఎక్కువ మంది 140 నుంచి 145 రోజులకు పంట చేతికొచ్చే 1061,1064, 1318 వంటి రకాల విత్తనాలను వినియోగించారని, రైతులకు సలహాలు, సూచనలు అందించేందుకు తమ సిబ్బంది అందుబాటులో ఉన్నారని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మణిపూర్ దాడులను ఖండిస్తూ నిరసన ర్యాలీ



యలమంచిలి మండలం దొడ్డిపట్లలో నిరసన ర్యాలీ

యలమంచిలి: మణిపూర్‌లో ప్రజలపై దాడులను ఖండిస్తూ సోమవారం పలు క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసన ర్యాలీ నిర్వహించారు. దొడ్డిపట్లలో ప్రారంభమైన ఈ ర్యాలీ సుమారు 10 కిలోమీటర్ల మేర సాగి యలమంచిలి తహసీల్దార్ కార్యాలయం వద్ద ముగిసింది. ఈ దాడులకు పాల్పడిన నిందితులను గుర్తించి, కఠినంగా శిక్షించాలని కోరుతూ నినాదాలు చేశారు. అనంతరం తమ డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ మాతా సునీల్‌కుమార్‌కు అందజేశారు. కార్యక్రమంలో యలమంచిలి మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్ష, కార్యదర్శులు బళ్ల విలియం శాండర్స్, పాల్‌రాజు బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు అడిదెల ప్రభాకర్ ప్రేమ్‌కుమార్, శ్యామ్ ఐక్య క్రైస్తవ కార్యాచరణ కమిటీ సభ్యులు బద్దే రత్నరాజు, సీహెచ్ జాన్సన్, అచ్యుత్, సామ్‌సన్, గంధం చిన బాబు, విల్సన్, సీహెచ్ రత్నం, టి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ హింసకు కారకులను కఠినంగా శిక్షించాలి

మొగల్తూరు: మణిపూర్ అల్లర్లకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ సోమవారం మొగల్తూరులో ఐక్య క్రైస్తవుల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మణిపూర్‌లో చోటుచేసుకున్న అల్లర్లపై విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, జాతీయ మానవ హక్కుల కమిషన్, సీబీఐలు వేర్వేరుగా విచారణ చేసి దోషులను గుర్తించాలని, ప్రాణ, ఆస్తి నష్టం కలిగిన బాధిత కుటుంబాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. స్థానిక పాతకాలువ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి అక్కడి నుంచి ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ జి అనితాకుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ ర్యాలీలో ఈదా దైవాశీర్వాదం, సీహెచ్ జ్ఞానప్రకాష్, జి జోషఫ్ రాజు, యం దావీదు, కె కృపారావు, ఎన్ నోహాన్, ఎం జాన్, డి ఏసుపాదం, శ్యాంబాబు, వై రుబేన్, బాషా, క్రైస్తవ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు సచివాలయ ఉద్యోగుల వినతి

తాడేపల్లిగూడెం (టీఓసీ): వార్డు సచివాలయాల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం డెమోక్రటిక్ అసోసియేషన్ నాయకులు సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ డాక్టర్ ఎ.శామ్యూల్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ఆధ్వర్యంలో శాశ్వత భవనాలు, మౌలిక వసతులు కల్పన, ఇతర సమస్యల పరిష్కారం కోసం విశేష కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో రాష్ట్ర కార్యదర్శి జి.జోసెఫ్ కిషోర్, జిల్లా అధ్యక్షుడు వి.జోగేంద్రకుమార్, ఉన్నారు.

సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు

పాలకొల్లు అర్బన్: మండలంలో వివిధ కారణాలతో ఖాళీలు ఏర్పడ్డ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు ఈ నెల 19న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో, సహాయ ఎన్నికల అధికారి సంగాని వెంకటేశ్వరరావు తెలిపారు. మండలంలోని ఆగర్తిపాలెం సర్పంచ్ పదవికి, గోరింటాడ 6వ వార్డు, చింతపర్రు 6వ వార్డు, వెలివెల 10వ వార్డు, దిగమర్రు 7వ వార్డు, దగ్గులూరు 12వ వార్డు పదవులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు చెప్పారు. పోటీ చేసే అభ్యర్థుల నుంచి ఈ నెల 8వ తేదీ ఉదయం 10.30గంటల నుంచి 10వ తేదీ సాయంత్రం 5గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. నామినేషన్లు స్క్రూటినీ 11న ఉదయం 8గంటల నుంచి, 12న సాయంత్రం 5గంటలలోపు తిరస్కరించిన నామినేషన్లు ఆర్డీవోకి అప్పీలు చేసుకోవాలన్నారు. 13న ఆర్డీవో సమక్షంలో అప్పీలు చేసుకున్న నామినేషన్లు పరిష్కరిస్తారన్నారు. 14న మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లు ఉపసంహరించుకోవాలన్నారు. అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటిస్తారన్నారు. 19న ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్ నిర్వహిస్తారన్నారు. అనంతరం మధ్యాహ్నం 2గంటల నుంచి ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితాలు ప్రకటిస్తారని ఎంపీడీవో వెంకటేశ్వరరావు తెలిపారు.

ఆర్బీకేల ద్వారా నాణ్యమైన ఎరువులు

పెంటపాడు: ఆర్బీకేల ద్వారా అందిస్తున్న నాణ్యమైన కాంప్లెక్స్ ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కె.పార్థసారధి కోరారు. సోమవారం ఆయన పలు గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువుల పంపిణీని ప్రారంభించారు. ఇప్పటివరకు రైతుల అవసరం మేరకు 300 టన్నుల కాంప్లెక్స్ ఎరువులు సిద్ధంగా ఉన్నట్టు ఏవో తెలిపారు.

శ్రీరంగనాథరాజుకు లంకవాసుల సత్కారం



మాజీ మంత్రి శ్రీరంగనాథరాజును సత్కరిస్తున్న గోదావరి లంక గ్రామాల నాయకులు

పెనుగొండ: గోదావరి వరదల్లో సొంత ఖర్చులతో లంకగ్రామాల ప్రజలకు అండగా నిలిచి ఆదుకొన్నారంటూ ఆచంట మండలం గోదావరి లంక గ్రామాల నాయకులు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజును సత్కరించారు. సోమవారం తూర్పుపాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజును సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ సాయానికి తోడుగా మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు సొంత ఖర్చులతో లంక గ్రామాల్లోని వేలాది మందికి తోడుగా నిలిచారంటూ కొనియాడారు. మూడేళ్లుగా నియోజకవర్గం ప్రతినిధిగా లంక గ్రామాల ప్రజలకు బాసటగా నిలిచారని కొనియాడారు. వరద ఉధృతిలో సైతం కేవలం కార్యాలయానికే పరిమితం కాకుండా లంకగ్రామాల్లో పడవపై ప్రయాణం చేసి ప్రజల బాగోగులు తెలుసుకున్నారని ప్రశంసించారు. పశువులకు దాణా సైతం అందించారన్నారు. బాధితులకు ఉచితంగా బియ్యం, కోడి గుడ్లు, కోడి మాంసం అందించారన్నారు. ప్రభుత్వ సాయానికి తోడు మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు సొంత నిధులు ఖర్చు చేస్తూ వరద ముప్పు నుంచి కాపాడుతున్నారన్నారు. లంక గ్రామాల ప్రజలందరూ రుణపడి ఉంటారన్నారు. కార్యక్రమంలో అయోధ్యలంక సర్పంచ్ కడలి కృష్ణవేణి వెంకట రెడ్డి, ఎంపీటీసీ కంచుస్తంభం శ్రీను, పార్టీ నాయకులు గొల్లపల్లి బాల కృష్ణ, మానుకొండ సత్యనారాయణ, అడ్డాల గంగరాజు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువులో పోటీ పడాలి



జిన్నూరు జెడ్పీహైస్కూల్లో విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందిస్తున్న దాతలు

పోడూరు: విద్యార్థులు పోటీతత్వంతో చదవాలని డీసీసీబీ మాజీ డైరెక్టర్, దాత దేవళ్ల ప్రసాద్ పిలుపునిచ్చారు. మన కోసం మనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దాత దేవళ్ల ప్రసాద్ ఆర్థిక సహకారంతో సోమవారం జిన్నూరు జెడ్పీ హైస్కూలు, ఎస్‌ఆర్‌పేట, భూపయ్యచెరువు, పెదపేట, మెయిన్ స్కూల్లో విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేశారు. దాత ప్రసాద్, సేవాసంస్థ అధ్యక్షుడు పడాల పెదిరాజు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి సేవాదృక్పథాన్ని అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూలు హెచ్‌ఎం సీహెచ్.శివజ్యోతి, సేవాసంస్థ సభ్యులు కలిశెట్టి కనకారావు, దాసరి సత్యనారాయణ, దాసరి సూర్యనారాయణ, కలిశెట్టి లక్ష్మి, గలవిల సత్యనారాయణమూర్తి, పడాల కృష్ణవేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ విద్య సువర్ణావకాశం

నరసాపురం రూరల్: రాష్ట్ర ప్రభుత్వం సార్వత్రిక విద్యాపీఠం (ఓపెన్ స్కూల్) ద్వారా 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యను కొనసాగించేందుకు అందరికీ అవకాశం కల్పించిందని భీమవరం ఉపవిద్యాశాఖాధికారి డి శ్రీరామ్, ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ ఈ నారాయణ అన్నారు. నరసాపురంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో సోమవారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఒకసారి ఓపెన్ స్కూల్లో చేరిన వారు ఆరేళ్లలోపు ఈ కోర్సును పూర్తి చేసే అవకాశం ఉందని డీవైఈవో శ్రీరాములు అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో పిల్లి పుష్పరాజ్యం, సచివాలయ సిబ్బంది, సీఆర్‌పీ ప్రియాంక, విద్యార్థులు పాల్గొన్నారు.